నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. కీర్తనలు 119:50
నీ వాక్యములు వెల్లడిఅగుట తోడనే వెలుగు కలుగును. కీర్తనలు 119:130
# వాక్యపు వెలుగు

## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

## గొఱ్ఱెపిల్ల

**మూలవాక్యము:–** యోహా 1:36: అతడు నడుచుచున్న యేసు వైపు చూచి– ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల అని చెప్పెను.

ప్రవచనాను సారంగా(యిర్మియా 11:19) యేసుక్రీస్తు గొఱ్ఱెపిల్ల స్వభావము ధరించి ఈలోకంలోనికి వచ్చారు. గొఱ్ఱెపిల్లను గూర్చి పరిశుద్ధ గ్రంధము ఏమి సెలవిస్తుందో ధ్యానిద్ధాం.

దేవుడే చూచుకొనిన గొఱ్ఱెపిల్ల :

1. ఆది 22:8 అబ్రాహాము– నా కుమారుడా, దేవుడే దహనబలికి గొఱ్ఱెపిల్లను చూచుకొనునని చెప్పెను.

నిర్దోషమైన ఏడాది మగ గొఱ్ఱెపిల్ల:

2. నిర్గమ 12:6 నిర్దోషమైన యేడాది మగపిల్లను తీసికొనవలెను. గొఱ్ఱెలలో నుండియైనను మేకలలో నుండియైనను దాని తీసికొనవచ్చును.

గొఱ్ఱెపిల్ల ఎప్పుడు అర్పించాలి : సాయంకాలము

3. నిర్గమ 29:39 సాయంకాలమందు ఒక గొఱ్ఱెపిల్లను అర్పింపవలెను.

అపరాధ పరిహారార్థబలియగు గొఱ్ఱెపిల్ల:

4. లేవీ 14:25 అప్పుడతడు అపరాధ పరిహారార్థబలియగు గొఱ్ఱెపిల్లను వధింపవలెను. యాజకుడు ఆ అపరాధ పరిహారార్థబలి పశువు యొక్క రక్తములో కొంచెము తీసికొని, పవిత్రత పొందుగోరువాని కుడి చెవి కొన మీదను, వాని కుడిచేతి బొటన వ్రేలి మీదను, వాని కుడి కాలి బొటన వ్రేలి మీదను దానిని చమరవలెను.

బొచ్చు కత్తిరించువాని యెదుట మౌనముగా నుండు గొఱ్ఱెపిల్ల:

5. యెషయా 53:7 అతడు దౌర్జన్యము నొందెను బాధింపబడినను అతడు నోరు తెరువలేదు. వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు.

లోకపాపమును మోసికొనిపోవు గొఱ్ఱెపిల్ల:

6. యోహాను 1:29 మరునాడు యోహాను యేసు తన యొద్దకు రాగా చూచి– ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల.

నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల:

7. 1 పేతురు 1:19 అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా.

స్తోత్రమును పొందనర్హుడైన గొఱ్ఱెపిల్ల:

8. ప్రక 5:12 వారు– వధింపబడిన గొఱ్ఱెపిల్ల, శక్తియు ఐశ్వర్యమును జ్ఞానమును బలమును ఘనతయు మహిమయు స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్పుచుండిరి.

సింహాసనాసీనుడైన గొఱ్ఱెపిల్ల:

9. ప్రక 7:10 సింహాసనాసీనుడైన మా దేవునికిని గొఱ్ఱెపిల్లకును మా రక్షణకై స్తోత్రమని మహాశబ్దముతో ఎలుగెత్తి

చెప్పిరి.

సాతానుపై జయమునిచ్చు గొఱ్ఱెపిల్ల రక్తము:

10. ప్రక 12:11 వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించియున్నారు గాని, మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించిన వారు కారు.

సీయోను పర్వతము మీద నిలువబడు గొఱ్ఱెపిల్ల:

11. ప్రక 14:1 మరియు నేను చూడగా, ఇదిగో, ఆ గొఱ్ఱెపిల్ల సీయోను పర్వతము మీద నిలువబడియుండెను. ఆయన నామమును ఆయన తండ్రి నామమును నొసళ్లయందు లిఖింపబడియున్న నూట నలువది నాలుగు వేల మంది ఆయనతో కూడ ఉండిరి.

గొఱ్ఱెపిల్లను వెంబడించుటకు మనుష్యులలో నుండి కొనబడిన ప్రథమఫలము:

12. ప్రక 14:4 వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కాని వారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి, గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు; వీరు దేవుని కొరకును గొఱ్ఱెపిల్ల కొరకును ప్రథమ ఫలముగా ఉండుటకై మనుష్యులలో నుండి కొనబడినవారు.

ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునైయున్న గొఱ్ఱెపిల్ల:

13. ప్రక 17:14 వీరు గొఱ్ఱెపిల్లతో యుద్ధము చేతురు గాని, గొఱ్ఱెపిల్ల ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునై యున్నందునను, తనతో కూడ ఉండిన- వారు పిలువబడినవారై, యేర్పరచబడినవారై, నమ్మకమైనవారై యున్నందునను, ఆయన ఆ రాజులను జయించును.

దీపమైయున్న గొఱ్ఱెపిల్ల:

14. ప్రక 21:23 ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కరలేదు; దేవుని మహిమయే దానిలో ప్రకాశించుచున్నది. గొఱ్ఱెపిల్లయే దానికి దీపము.

గొఱ్ఱెపిల్ల సింహాసనము:

15. ప్రక 22:3 ఇక మీదట శాపగ్రస్తమైనదేదియు దానిలో ఉండదు, దేవుని యొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు సింహాసనము దానిలో ఉండును.

**ముగింపు:**

ప్రక 19:6,7 అప్పుడు గొప్ప జనసమూహపు శబ్దమును, విస్తారమైన జలముల శబ్దమును, బలమైన ఉరుముల శబ్దమును పోలిన యొక స్వరము- సర్వాధికారియు ప్రభువునగు మన దేవుడు ఏలుచున్నాడు.
ఆయనను స్తుతించుడి, గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది, ఆయన భార్య తన్ను తాను సిద్ధపరచుకొనియున్నది; గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమపరచెదమని చెప్పగా వింటిని.

గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది నిర్దోషమును నిష్కళంకమునైయుండి లోక పాపములను మోసికొని వెళ్లి సిలువలో వధించబడిన గొఱ్ఱెపిల్లయొక్క రక్తములో తమ పాపములు కడుగుకొనిన వారు గొఱ్ఱెపిల్ల భార్యగా, వధువు సంఘముగా సిద్ధపడియున్నారు. ఇంకను సిద్ధపడుచున్నారు.

నీవు గొఱ్ఱెపిల్ల వధువు సంఘములో ఉన్నావా?

గొఱ్ఱెపిల్ల వివాహోత్సవంలో పాల్గొనుటకు సిద్ధముగా ఉన్నావా?

సిద్ధపడుటకు ఆత్మ దేవుడు మనకందరికి సహాయము చేయునుగాక... ఆమేన్.